తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
14 జూన్ 2026
పేజీలు : 08

అగ్గిపుల్ల.. కుక్కపిల్ల.. సబ్బుబిల్ల.. కాదేదీ కవితకనర్హం అన్నట్టుగానే.. ఇం'ధన' దందా సైతం తోడేకొద్దీ బయటకు పెద్దఎత్తున బయటకు పొంగుతోంది. నగర శివార్లే అడ్డాగా పెట్రోల్ మాఫియా దందా మళ్లీ తెరపైకి రావడం కలకలం సృష్టిస్తోంది. ఏకంగా హెచ్ఎండీఏ భూములనే పార్కింగ్ కేంద్రాలుగా వినియోగిస్తూ.. అక్కడ్నుంచి అనుమానాస్పద కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్టు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. భారీ ట్యాంకర్లు, లారీలు, ఇతర వాణిజ్య వాహనాలు రోజుల తరబడి నిలిపి ఉంచుతున్నప్పటికీ సంబంధిత శాఖలు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**బోడుప్పల్, జూన్ 14 (జనంసాక్షి) :**




# తోడేకొద్దీ ఇంధన దందా



## హెచ్ఎండీఏ భూముల అడ్డాగా పెట్రోల్ అక్రమ వ్యాపారం

- సహరిస్తున్న రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికార యంత్రాంగం?
- కండ్లు మూసుకున్న సివిల్ సప్లై శాఖ.. మిన్నకున్న ఎస్ఓటీ, స్థానిక పోలీసులు
- మాఫియాకు వెన్నుదన్నుగా కొందరు పాత్రికేయులున్నట్టు గుసగుసలు
- ఇదే అదనుగా ఇష్టారాజ్యంగా పెట్రోల్ దొంగలు

కొన్ని ప్రాంతాల్లో హెచ్ఎండీఏకు చెందిన ఖాళీ స్థలాలు క్రమంగా భారీ వాహనాల అడ్డాలుగా మారిపోయాయని స్థానికులు చెబుతున్నారు. అక్కడ నిలిపే వాహనాల వివరాలు, వాటి రాకపోకలు, సరుకు రవాణాపై ఎలాంటి పర్యవేక్షణ కనిపించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి అక్రమ ఇంధన రవాణా లేదా నిల్వలకు అవకాశంగా మారుతోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రభుత్వ భూముల్లో, హెచ్ఎండీఏ స్థలాల్లో భారీ ట్యాంకర్లు, వాణిజ్య వాహనాలను నిలిపేందుకు అధికారిక అనుమతులు అవసరం. అలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములను పార్కింగ్ స్థలాలుగా వినియోగించడం నిబంధనలకు విరుద్ధం. ప్రస్తుతం వినియోగంలో ఉన్న స్థలాలకు అధికారిక అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేకపోవడం గమనార్హం.

### ఎవరికి పట్టేనో..?

ప్రభుత్వ భూముల పరిరక్షణ, ఆక్రమణల నివారణ, అనధికార వినియోగంపై నిఘా ఉంచడం రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారుల బాధ్యతగా భావిస్తారు. అలాగే భారీ వాహనాల కదలికలు, అనుమానాస్పద కార్యకలాపాలపై స్థానిక పోలీసులు, సంబంధిత అమలు సంస్థలు నిఘా ఉంచాల్సి ఉంటుంది. అయితే వాహనాలు రోజుల తరబడి నిలిపి ఉంచుతున్నప్పటికీ చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది. అక్రమ ఇంధన వ్యాపారాలపై నిఘా ఉంచాల్సిన పౌర సరఫరాల శాఖ, స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ), స్థానిక పోలీసు యంత్రాంగం ఈ అంశంపై దృష్టి సారించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమానాస్పదంగా నిలిపే ట్యాంకర్లు, వాటి కార్యకలాపాలపై తనిఖీలు జరిగాయా లేదా అనే అంశంపై అధికారిక సమాచారం లేకపోవడం మరిన్ని ప్రశ్నలకు దారితీస్తోంది. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు చెబుతున్నప్పటికీ, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు తెలియడం లేదు. ఫిర్యాదులపై విచారణ జరిగిందా? సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించాయా? లేక ఫిర్యాదులు ఫైళ్లకే పరిమితమయ్యాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### భారీ వాహన పార్కింగ్ ఎలా..?

హెచ్ఎండీఏ భూముల్లో నిలిపిన భారీ వాహనాలపై సమగ్ర విచారణ చేపట్టాలని చుట్టుపక్కల వాసుల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. భూముల వినియోగానికి సంబంధించిన అనుమతులను బహిర్గతం చేయాలని, అక్రమ ఇంధన దందా పై పౌర సరఫరాల శాఖ, ఎస్ఓటీ, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని స్థానికుల అభిప్రాయం. ఆరోపణ ల్లో వాస్తవం లేకపోతే ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. ఒకవేళ అక్రమాలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### అన్నివైపుల నుంచి సహకారం..!

ప్రభుత్వ భూముల అనధికార వినియోగంపై చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు మౌనం వహిస్తున్నారని తెలుస్తోంది. ఈ పర్యవేక్షణ లోపమే అక్రమాలకు అవకాశంగా మారింది. ఈ వ్యవహారంలో మరో కీలక అంశం ఏమిటంటే.. కొందరు వ్యక్తులు మీడియా ప్రతినిధులమని పేర్లు ఉపయోగిస్తూ అధికారులపై ప్రభావం చూపుతున్నారని సమాచారం. జర్నలిస్టుల పేర్లను అడ్డంగా పెట్టుకుని అక్రమ కార్యకలాపాలకు రక్షణ కల్పిస్తున్నారా? లేక కొందరు వ్యక్తులు తమ ప్రయోజనాల కోసం మీడియా పేరును దుర్వినియోగం చేస్తున్నారా? అనే అంశంపై కూడా విచారణ జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



జనంసాక్షి

# జోరు వానలోనూ పోలీసుల సేవలు భేష్







- డిజిపి సివి ఆనంద్ సైబరాబాద్ పర్యటన
- లోతట్టు ప్రాంతాల్లో అదనపు బలగాలు
- ప్రజలు సూచనలు పాటించాలి

**వర్షంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతకు అప్రమత్తం**

**శేరిలింగంపల్లి, జూన్ 13 (జనం సాక్షి):** శనివారం మధ్యాహ్నం నుండి నగరంలో విస్తారంగా కురుస్తున్న జోరు వానలో సైతం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు సేవలు అందించిన తీరును ప్రజలు భేష్ అని కొనియాడుతున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, సిబ్బంది రోడ్లపై నిరంతరం సేవలు అందిస్తున్నారు.

ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, నీరు నిలిచే చోట్లలో ట్రాఫిక్ పోలీసులు ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తూ వాహనాల రాకపోకలను సజావుగా కొనసాగించేలా చర్యలు చేపట్టారు. వర్షపు నీటితో నిండిన ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా సూచనలు ఇస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణం స్పందించేందుకు అన్ని పోలీసు యంత్రాంగాలు సిద్ధంగా ఉన్నాయని ట్రాఫిక్ విభాగం ఉన్నతాధికారులు తెలిపారు.

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని డిజిపి సివి ఆనంద్ సూచించారు. ఈ మేరకు శనివారం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పర్యటించిన ఆయన మల్కంచెరువు, టోలిచౌకి, విసినిటీ తదితర వర్ష ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనతో వర్ష ప్రభావం, సమస్యలపై చర్చించారు. లోతట్టు ప్రాంతాలు, నీటి నిల్వ ప్రదేశాలను ప్రత్యేకంగా గుర్తించి అదనపు బలగాలు, సిబ్బందిని కేటాయించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించి ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డిసిపి సి. హెచ్. శ్రీనివాస్, ట్రాఫిక్ ఏడిసిపి హనుమంతరావు, ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, రాయదుర్గం ఎస్‌హెచ్ఓ పవన్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాండూర్ భావిగి భద్రేశ్వర ఆలయ ఈఓ శేఖర్ గౌడ్‌కు పదోన్నతి



**తాండూరు జూన్ 13(జనంసాక్షి) :** తాండూర్‌లోని ప్రముఖ శ్రీ భావిగి భద్రేశ్వర దేవాలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) శేఖర్ గౌడ్ గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు. దేవాదాయ శాఖ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయనకు ఈ పదోన్నతి లభించింది. శేఖర్ గౌడ్ గత కొన్నేళ్లుగా భద్రేశ్వర ఆలయ ఈఓగా సేవలందిస్తూ ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారు. గ్రేడ్-1 పదోన్నతితో ఆయన బాధ్యతలు మరింత పెరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు శేఖర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

### రక్తదానంలో అరుదైన రికార్డు 166వ సారి

## రక్తం ఇచ్చిన డాక్టర్ సంపత్ కుమార్

- అడిగిన వెంటనే ఆదుకున్న ప్రాణదాత
- ఓ నెగటివ్ రక్తం అందించి మహిళను కాపాడిన వైద్యుడు
- మానవత్వానికి మరో రూపం డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు జూన్ 13(జనంసాక్షి) :** బాలాజీ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ ఆయన 166వ సారి రక్తదానం చేశారు. బషీరాబాద్ మండలానికి చెందిన ఆక్తర్ భాను అనే మహిళకు అత్యవసరంగా ఓ నెగిటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ వెంటనే స్పందించి, అరక్షణం కూడా ఆలోచించకుండా తన రక్తాన్ని దానం చేశారు. సొంతవాళ్లు కూడా రక్తం ఇవ్వడానికి వెనుకాడే ఈ రోజుల్లో, అడిగిన వెంటనే ముందుకు వచ్చి ప్రాణదాతగా నిలిచిన డాక్టర్ సంపత్ కుమార్‌పై తాండూర్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం తాండూర్ ప్రజలకే కాకుండా, చుట్టుపక్కల నియోజకవర్గాల ప్రజలకు కూడా అత్యవసర సమయాల్లో తన రక్తాన్ని అందించి ఆదుకుంటున్నారని స్థానికులు కొనియాడుతున్నారు. ఇంతటి మంచి మనసున్న మానవతావాది డాక్టర్ సంపత్ కుమార్‌కు ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అభిమానులు, ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా12 వ మహాసభలను జయప్రదం చేయండి

### షాద్ నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్

**ఫరూఖ్ నగర్ జూన్13 జనంసాక్షి :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలు షాద్నగర్ పట్టణంలో రేపు జూన్ 14 నిర్వహిస్తున్నట్టు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం షాద్నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి వ్యవసాయ కార్మిక సంఘంలో ఆధ్వర్యంలో చేసిన పోరాటాలను విశ్లేషించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను మహాసభలో రూపొందించుకుంటామని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు

## పాఠశాలల్లో ఈనెల 15 నుంచి బ్రేక్‌ఫాస్ట్‌తో పాలు

**ప్రతి విద్యార్థికి ఉదయం భోజనం, పాలు అందింపు**

**బొంరాస్ పేట, జూన్ 13 (జనం సాక్షి):** ప్రభుత్వం ఈ నెల 15 నుండి పాఠశాలల పునఃప్రారంభం నాటి నుంచి ప్రతి విద్యార్థికి ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు పాలు అందించేందుకు నిర్ణయం తీసుకుందని మండల విద్యాధికారి హరిలాల్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి హరిలాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు ఆరోగ్యకరమైన వంటకాలు వడ్డించాలని సూచించారు. సోమవారం నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో వంట సరుకులు మిగిలి ఉంటే వాటిని వాడకూడదని, వంట చేయు పరిసరాలు, వంట పాత్రలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. గతంలో తీసుకున్న బియ్యం పాడైతే వెంటనే ఎంఆర్‌సి కార్యాలయానికి పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదర్పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ గౌడ్, ఆర్పీ నర్సింలు, సిఆర్‌పీలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఈనెల 15 నుంచి హరే కృష్ణ ఫౌండేషన్ అల్పాహారం

**ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దాలి**

**యాలాల, జూన్ 13 (జనం సాక్షి):** ఈ నెల 15వ తేదీ నుండి యాలాల మండలంలోని అన్ని పాఠశాలలకు హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా అల్పాహారం అందించే ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎస్. మహిపాల్ రెడ్డి తెలిపారు. పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు), యాలాల్‌లో శనివారం ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీల నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎస్. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎంలు, ఏజెన్సీలకు దిశానిర్దేశం చేశారు. ఎండీఎం నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం నాలుగు కాంప్లెక్స్‌ల పరిధిలో ఎండీఎంను ఉత్తమంగా నిర్వహించిన ఏజెన్సీల నిర్వాహకులను సన్మానించారు. పాఠశాలలు ప్రారంభం కాబోయే నేపథ్యంలో విద్యార్థులందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయమని, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అందరి సహకారం అవసరమని మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణయ్య, సిద్రామేశ్వర్, ప్రధానోపాధ్యాయులు రమేష్, సంగమేశ్వర్, మహేష్, వెంకట రెడ్డి, లక్ష్మీనారాయణతో పాటు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎండీఎం ఏజెన్సీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు

- మరమ్మత్తు పనులు వెంటనే పూర్తిచేయాలి
- ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, జూన్ 13 (జనం సాక్షి) :** ఎల్బీనగర్‌లోని చింతలకుంట చెక్ పోస్ట్ అండర్‌పాస్ వద్ద జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతుండటం పై ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చింతలకుంట అండర్‌పాస్ వద్ద జరుగుతున్న పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎల్.బి.నగర్ ట్రాఫిక్ ఏసీపీ నవీన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏం.ఏం.సి.ప్రాజెక్ట్ ఈ.ఈ. రోహిణితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే, దాదాపు రెండున్నర నెలల క్రితం ప్రారంభమైన రోడ్డు మరమ్మత్తు పనులు ఇప్పటికీ పూర్తికాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు పనులు ఆలస్యం కావడం వల్ల హయత్‌నగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. యూ-టర్న్ కోసం ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డు వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ప్రయాణ సమయం పెరగడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి రోజూ వేలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు రేయింబవళ్లు పనిచేసి చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే పది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ వర్క్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాశిరెడ్డిగూడలో 10లక్షలతో సీసీ రోడ్ పనులకు శ్రీకారం

**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం కాశిరెడ్డిగూడ గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో సుమారు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ లింగారం రామలింగం గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో రోడ్ల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నాణ్యతతో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు కూచూరి అనురాధ, సావిత్రి, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, మేకల జంగయ్య, నిత మల్లేష్ గౌడ్, డ్యాగ శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ లింగారం రామలింగం గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మూగబోయిన సెల్‌టవర్

### నాలుగు రోజులుగా మొబైల్ నెట్వర్క్ అంతంతే..

**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి ) :** ఇంటర్నెట్ మాయాజాలానికి బానిసలైన వారందరికీ ఎయిర్టెల్ మొబైల్ నెట్వర్క్ షాక్ ఇచ్చింది. జిల్లేడు చౌదరి గూడ మండల పరిధి వీరన్న పేట గ్రామంలో మొబైల్ సెల్ టవర్ నిర్మించారు ఈ సెల్ టవర్ పరిధిలో ఉన్న మొబైల్స్ అన్ని మూగపోయాయి గత నాలుగు రోజులుగా మొబైల్ ఇంటర్నెట్ అందక చాలా ఇబ్బందులకు గురయ్యారు టెక్నీషియన్ని



ప్రశ్నించగా ఎయిర్టెల్ మొబైల్ నెట్వర్క్ రాకపోతే మీరు జియోకు మారండి, అది రాకుంటే ఐడియాకు మరాండని, సమాధానం ఇచ్చారు. ఈ వర్షాకాలంలో రావు ఏం చేయమంటారు అని మాట్లాడగా స్థానికులు తనపై మండిపడ్డారు వేలు వేలు పెట్టి మొబైల్ రీఛార్జ్ చేసుకుంటే ఒక్కరోజు కూడా సరిగా నెట్వర్క్ రావడం లేదు మా డబ్బులు వృద్ధ అవుతున్నాయని స్థానికులు మండిపడ్డారు మొబైల్స్ అంటే ప్రతి ఒక్కరు మెడలు వంచి చూస్తున్న ఈ రోజుల్లో తన మొబైల్ కు నెట్వర్కు రాకుంటే ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే తెలిసిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎయిర్టెల్ మొబైల్ నెట్వర్క్ నిర్వాహకులు స్పందించి వినియోగదారులకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని స్థానికులు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆహ్వానం

### 17న గ్రెయిన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

**తాండూరు జూన్ 13(జనంసాక్షి)** ది గ్రెయిన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్, తాండూరు 2026-2028 కాలానికి ఎన్నికైన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఈ నెల 17వ తేదీ బుధవారం ఉదయం 11:25 గంటలకు సల్లా గార్డెన్స్, శివాజీ చౌక్‌లో ఘనంగా జరగనుంది. ఈ మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డిని అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందించారు.





ఎమ్మెల్యేతో పాటు చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చీఫ్ విప్ ఎమ్మెల్సీ డా. పి. మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. గౌరవ అతిథులు మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం. నర్సిరెడ్డి, కౌన్సిలర్లు స్వరూప మల్లేశం, సుప్రిత కరుణాకర్ పటేల్, ఆఫ్షా మైనా ఎండి. నూర్ అహ్మద్, ఏఎంసీ స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్, స్టేట్ దాల్ మిల్స్ అసోసియేషన్ సెక్రటరీ బి. శ్రీధర్, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి. బాలేశ్వర్ గుప్తా పాల్గొంటారు. ఎలక్షన్ ఆఫీసర్ కుంచం మురళీధర్ నూతన కార్యవర్గంతో ప్రమాణం చేయించనున్నారు. ప్రస్తుత అధ్యక్షులు ఎస్. వెంకట్ రాములు గౌడ్, కార్యదర్శి పటేల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.



## తుల్జాపూర్ భవానీ మాతా సన్నిధిలో ప్రత్యేక పూజలు

**యాలాల జూన్ 13 (జనంసాక్షి) :** మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లా తుల్జాపూర్‌లో వెలసిన శ్రీ తుల్జా భవానీ మాతను తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సీనియర్ నాయకులు, పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, రాజప్ప గౌడ్, సర్పంచ్ పాండురంగ రెడ్డి, మధు గౌడ్, వేణు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, ఆకుల బబ్లూ, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## పత్తికుంట చెరువు అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి



**రాజేంద్రనగర్,జూన్13(జనంసాక్షి) :** పత్తికుంట చెరువు అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై. శ్రీధర్ ఆరోపించారు. ప్రతి ఏడాది వినాయక నిమజ్జనాల అనంతరం పత్తికుంటను అభివృద్ధి చేయాలని అధికారులు హామీలు ఇస్తున్నప్పటికీ కార్యరూపం దాల్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా వేలాది వినాయక విగ్రహాల నిమజ్జనం పత్తికుంటలో జరుగుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రతి సంవత్సరం 10 నుంచి 15 వేల వరకు విగ్రహాల నిమజ్జనం జరిగే ఈ ప్రాంతానికి లక్షలాది మంది భక్తులు వస్తున్నారని, అయినప్పటికీ చెరువు అభివృద్ధి, పరిశుభ్రత, భద్రత అంశాల్లో శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.

## ఉప్పల్ కురుమనగర్, ఉప్పల్ హిల్స్‌లో రూ.2.50 కోట్ల అభివృద్ధి పనుల పరిశీలన

**ఉప్పల్, జూన్ 13 ( జనం సాక్షి ):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని కురుమనగర్, ఉప్పల్ హిల్స్ కాలనీలలో రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపడుతున్న సిమెంట్ కాంక్రీట్ రహదారులు, వర్షపు నీటి కాలువల నిర్మాణ పనులను ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి శనివారం స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ పనుల్లో భాగంగా రూ.79 లక్షలతో వర్షపు నీటి కాలువల నిర్మాణం, రూ.1 కోటి 72 లక్షలతో సిమెంట్ కాంక్రీట్ రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి, రహదారులు మరియు కాలువల నిర్మాణానికి అవసరమైన నిధులు



మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, గోవింద్ కుమార్ స్వామి, పి. రామచందర్, గోవిందు, టి. మల్లేష్, ఎం. సుధాకర్ రెడ్డి, అక్కు రవి, టి. శ్రీనివాస్ రెడ్డి, పెంచలయ్య, సుబ్బారెడ్డి, సంధ్య, రాజయ్య గౌడ్, రాజు, నరేందర్, నాంపల్లి వెంకన్న, సి.హెచ్. రమేష్, పి. నరేష్, సాయి, వెంకటేష్, సంపత్, హరీష్, ఉపేందర్, ఎస్. రామస్వామి, ఎం. రాములు, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ మార్గదర్శకాలు

**అంబర్పేట్ జూన్ 12 (జనంసాక్షి )**

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల ప్రజా పరిషత్ పాఠశాలలలో విద్యార్థుల నమోదు (UDISE 2020-21) ఆధారంగా ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణకు సంబంధించి ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించడం.
ఖాళీలున్న పాఠశాలలకు అవసరమైన సిబ్బందిని అందించడం. నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయ వనరులను సమర్థవంతంగావినియోగించడం .హేతుబద్ధీకరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయబడింది. జిల్లా కలెక్టర్ ఛైర్మన్,అదనపు కలెక్టర్,జిల్లా పరిషత్ సీఈఓ
ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి (అవసరమైతే)జిల్లా విద్యాశాఖ అధికారి సభ్య కార్యదర్శి. ప్రాథమిక పాఠశాలలు (1--5 తరగతులు)0--19 విద్యార్థులకు 1 వా+ు పోస్టు. 20--60 విద్యార్థులకు 2 వా+ు పోస్టులు.
151 పైగా విద్యార్థులున్న పాఠశాలలకు హెడ్‌మాస్టర్ పోస్టు కల్పించవచ్చు. ప్రతి పాఠశాలలో కనీసం ఒక రెగ్యులర్ టీచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలి.

**ప్రాథమికోన్నత పాఠశాలలు (1--7/8 తరగతులు)**

1--5 తరగతులకు ప్రాథమిక పాఠశాలల సిబ్బంది నమూనానే వర్తిస్తుంది. 6--7/8 తరగతులకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లు కేటాయించబడతారు. సీనియర్ స్కూల్ అసిస్టెంట్‌ను హెడ్‌మాస్టర్‌గా పరిగణిస్తారు.

ఉన్నత పాఠశాలలు (6--10 తరగతులు)

గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సామాజిక శాస్త్రం, ఇంగ్లీష్, భాషా ఉపాధ్యాయులు, ౹ాజు మరియు కళా ఉపాధ్యాయుల పోస్టులు విద్యార్థుల నమోదు ఆధారంగా నిర్ణయించబడతాయి. పాఠశాలల విలీనం
ఒకే ప్రాంగణంలో పనిచేస్తున్న రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాథమిక పాఠశాలలు ఒకటిగా విలీనం చేయాలి. రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాథమికోన్నత పాఠశాలలు ఒకటిగా విలీనం చేయాలి.

రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉన్నత పాఠశాలలు ఒకటిగా విలీనం చేయాలి. బాలికల ఉన్నత పాఠశాలలను సహవిద్య లేదా బాలుర ఉన్నత పాఠశాలలతో విలీనం చేయరాదు. మిగులు పోస్టుల బదిలీహేతుబద్ధీకరణ అనంతరం మిగులుగా గుర్తించిన పోస్టులను అవసరమున్న పాఠశాలలకు బదిలీ చేస్తారు. సంబంధిత కేటగిరీలో జూనియర్ మోస్ట్ ఉపాధ్యాయుడు మిగులు ఉపాధ్యాయుడిగా గుర్తించబడతాడు. దృష్టి లోపం కలిగిన ఉపాధ్యాయులకు ప్రత్యేక రక్షణ కల్పించబడింది. అప్పీల్ అవకాశం డి . ఇ .ఓ ఉత్తర్వులపై 10 రోజుల్లోపు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. ఈ జి. ఓ ప్రకారం విద్యార్థుల నమోదు ఆధారంగా ఉపాధ్యాయ పోస్టులను పునర్వ్యవస్థీకరించి, మిగులు సిబ్బందిని అవసరమున్న పాఠశాలలకు కేటాయించడం ద్వారా విద్యా వనరుల సమర్థ వినియోగం మరియు నాణ్యమైన విద్యను అందించడం ప్రధాన ఉద్దేశ్యం.



# స్నేహితునికి అండగా నిలిచిన మిత్రులు

## రూ,16 వేలు ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి జూన్13(జనంసాక్షి):** తోటి స్నేహితుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని చిన్ననాటి మిత్రులు తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు.తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన వడ్డే నరసింహా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఒవైసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న10,వ తరగతి మిత్రులు స్పందించారు.?శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న నరసింహాను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం తమవంతు సహాయంగా సేకరించిన రూ.16 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా నరసింహ్ త్వరగా కోలుకొని,పూర్తి ఆరోగ్యంతో క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నట్లు తోటి మిత్రులు తెలిపారు.కష్ట కాలంలో కుటుంబానికి సహాయం చేసిన సదరు స్నేహితులను బాధ్యత కుటుంబంతో పాటు వారిని గ్రామస్తులు అభినందించారు.

# సీఎం సహాయ నిధి..పేదలకు వరం

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి జూన్13 (జనంసాక్షి) :** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గొరిగే వెంకటయ్య కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ,75 వేల విలువైన చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో పేదలకు లబ్ధి చేకూర్చినట్లు పేర్కొన్నారు.పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణురెడ్డి ఉన్నారు.

# బడి బస్సులు భద్రమేనా?



**అంబర్‌పేట్, జూన్ 12 (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 నుండి విద్యా సంస్థలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను తీసుకువెళ్లే ప్రతి ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండేటట్లు చూసుకోవాలని, పరిమితికి మించి విద్యార్థులను తీసుకు వెళ్ళవద్దని, అన్ని భద్రత ప్రమాణాలు పాటించాలని అన్ని పాఠశాలల యాజమాన్యాలు తగు చర్యలు చేపట్టాలని, అధిక మొత్తం విద్యార్థులను తీసుకువెళ్లే వాహనాలలో విద్యార్థులను పంపవద్దని, పిల్లలు ఇంటికి చేరే వరకు యాజమాన్యం భాద్యత వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**కేశంపేట, జూన్ 13 (జనం సాక్షి ):** మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన కుమ్మరి యాదగిరి (33 ) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు సీఐ నరహరి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న యాదగిరి ఆరు నెలల క్రితం నందిగామ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై మతిస్థిమితం కోల్పోయాడు. అప్పటి నుండి కుటుంబ సభ్యులకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేవాడు. కుటుంబ సభ్యుల మాటలు వినకుండా ఇష్టానుసారంగా ప్రవర్తించేవాడు. శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి స్లాబ్ కు ఉన్న ఇనుప కొండికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మతిస్థిమితం కోల్పోయి ఆత్మహత్య చేసుకున్నాడని, యాదగిరి మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని మృతుడి అన్న కుమ్మరి నరసింహా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో బేగంపేటలో పరిస్థితుల సమీక్ష

## క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను పరిశీలించిన మల్కాజిగిరి సీపీ సుమతి, జీహెచ్ఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** మల్కాజిగిరి పోలీస్ కమిషన రేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏర్పడుతున్న పరిస్థితులను అంచనా వేయడానికి శనివారం రాత్రి మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి , ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి బేగంపేటలోని చికోటీ గార్డెన్ ప్రాంతాన్ని సందర్శించారు. వర్షాల ప్రభావంతో నీరు నిలిచిన ప్రాంతాలు, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడిన ప్రాంతాలను పరిశీలించిన అధికారులు,అక్కడ చేపడుతున్న సహాయక చర్యలను సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించేందుకు పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలంలో పోలీసు అధికారులు మరింత అప్రమత్తం గా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడైనా అత్యవ సరపరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. అలాగే విపత్తు నిర్వహణ శాఖ, ఎంఎంసీ, ఇతర పౌర సంస్థలతో సమన్వయం పెంచుకుని పనిచేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించాలని, పోలీసులకు, మున్సిపల్ అధికారులకు సహకరించాలని వారు కోరారు. స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయక చర్యల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరి స్థితులు తలెత్తినా వెంటనే పోలీసు హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.



# కడ్తాల్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా జర్పుల లక్పతి నాయక్

**కడ్తాల్, జూన్13(జనంసాక్షి):** కడ్తాల్ మండల ఉప సర్పంచ్ల సంఘం నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది.కడ్తాల్ ఎం.బి.ఏ గార్డెన్ 24 గ్రామపంచాయతీలకు సంబంధించిన ఉప సర్పంచులు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ హాజరై నూతన కార్యవర్గాన్ని నియమించారు.కడ్తాల్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులుగా జర్పుల లక్పతి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా చల్లంపల్లి గ్రామానికి చెందిన కిరణ్ గౌడ్,జనరల్ సెక్రటరీ గా బాలాజీ నగర్ తండా గ్రామానికి చెందిన రమేష్,జాయింట్ సెక్రటరీ గా మక్తమాదరం గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి గోవిందాయిపల్లి తండా గ్రామానికి చెందిన రతన్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సాలార్ పూర్ గ్రామానికి చెందిన మహేశ్వరీ కుమార్,ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా రావిచేడు గ్రామానికి చెందిన యాదయ్య ఏకగ్రీవంగా ఏనుకున్నారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఉప సర్పంచులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైసిగండి గ్రామ ఉప సర్పంచ్ హీరా నాయక్,కడ్తాల్ గ్రామ ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి,రేక్యా తండా ఉప సర్పంచ్ దేవేందర్ నాయక్,వాస్దేవపూర్ ఉప సర్పంచ్ రామకృష్ణ,పెద్దవేముల భాయ్ తండా గ్రామ ఉప సర్పంచ్ గోపాల్ నాయక్,చారికొండ గ్రామ ఉప సర్పంచ్ బల్వంత్ రెడ్డి,హన్మస్ పల్లి ఉప సర్పంచ్ మహేష్,గోవిందయ్య పల్లి గ్రామ ఉప సర్పంచ్ సత్తయ్య,కొంట్రీ గన్ బోర్డ్ తండా గ్రామ ఉప సర్పంచ్ యశోద,గడ్డమీది తండా గ్రామ ఉప సర్పంచ్ పంతు నాయక్,ముద్విన్ గ్రామ ఉప సర్పంచ్ నరసింహా పాల్గొన్నారు.



# బాగ్‌లింగంపల్లిలో దెబ్బతిన్న వర్షపు నీటి కాలువ

## జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతిపత్రం

## తక్షణ మరమ్మతులకు స్థానికుల విజ్ఞప్తి

**ముషీరాబాద్, జూన్ 13 (జనం సాక్షి):**

బాగ్‌లింగంపల్లి బృందావన్ కాలనీలోని సెయింట్ గాబ్రియల్ హైస్కూల్ టి-జంక్షన్ వద్ద ఉన్న వర్షపు నీటి కాలువ తీవ్రంగా దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శనివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్‌కు స్థానికులు వినతిపత్రం అందజేశారు. 1-8-726/27 సమీపంలో, కృతికా రెసిడెన్సీ ఎదురుగా ఉన్న ఈ కాలువ కారణంగా పాదచారులు, విద్యార్థులు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అజమాబాద్, అచయ్య నగర్, ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్ ప్రాంతాల నుంచి నల్లకుంట వైపు భారీగా వాహనాల రాకపోకలు సాగుతుండటంతో ప్రమాద అవకాశాలు మరింత పెరిగాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళలు, వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి దెబ్బతిన్న వర్షపు నీటి కాలువకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ప్రజల భద్రతను కాపాడాలని కోరారు. సమస్య పరిష్కారంలో ఆలస్యం జరిగితే దురదృష్టకర ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

# రోడ్డు సమస్యల పరిష్కారానికి కృషి

**నిజాంపేట్ జూన్ 13( జనం సాక్షి) :** వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో, గుంతలమయంగా ఉన్న రోడ్లు తెరుచుకుని ఉన్న మ్యాన్‌హోల్ మూతల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రోడ్లకు మరమ్మతులు చేయించాలని, తెరుచుకుని ఉన్న మ్యాన్‌హోల్ మూతలను మూసివేయాలని తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ ఁ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి. కిషోర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకురావడంతో శనివారం రోడ్డు మరమ్మతులు చేపట్టారు.



294 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్ మాట్లాడుతూ అధికారుల సహకారంతో సిబ్బంది సత్వరం స్పందించారు. గుంతలమయంగా ఉన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు పూర్తి చేసి, తెరుచుకుని ఉన్న మ్యాన్‌హోల్‌లకు కొత్త మూతలు బిగించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నందుకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ & కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి కి కాలనీ ప్రజల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు.



## రాష్ట్ర ఆర్థిక కమిషన్‌లో రైతుల పథకాలకు బడ్జెట్‌లో పెద్దపీట వేయాలి

### ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా

**కడ్తాల్ (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న రైతులకు సంబంధించిన పథకాలకు ఆర్థికంగా పెద్దపీట వేసి అధిక బడ్జెట్ కేటాయించాలని డిసిసిబి డైరెక్టర్,ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు.రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమితులైన ఆసిఫ్ అలీని ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్,డీసీసీబీ డైరక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఘనంగా సన్మానించారు.కుబా మసీద్ ఇమామ్ జహీరుద్దీన్,ముస్లిం పెద్దల సమక్షంలో ఆసిఫ్ అలీని పూల దండలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ రైతులకు సంబంధించిన పథకాలకు పెద్ద పీఠ వేయాలని,రైతాంగానికి ఎక్కువ మొత్తంలో రుణాలు అందించే విధంగా నివేదికలను రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని,స్థానిక సంస్థల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని వెంకటేష్ గుప్తా కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అమృతం పాండు,అంజి,జగదీష్,సురేష్,శ్రీకాంత్,సాయి,మసీద్ కమిటీ నిర్వాహకులు అబ్దుల్ రవూఫ్,అహ్మద్ జానీ,జావిద్,జహంగీర్ బాబా,జహంగీర్ అలీ,ఇర్షాద్,గౌస్,వహబ్,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో తాపీ మేస్త్రిల బంద్ మూడో రోజుకు చేరిక

### కూలి రేట్లు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి మండల అధ్యక్షుడిగా మేడిపల్లి సింధం రవి ఎన్నిక

**యాచారం, జూన్ 13(జనం సాక్షి ) :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల కేంద్రంలో తాపీ మేస్త్రిలు చేపట్టిన నిరసన బంద్ శనివారం మూడో రోజుకు చేరుకుంది. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా తమ కూలి రేట్లను పెంచాలని డిమాండ్ చేస్తూ తాపీ మేస్త్రిలు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తాపీ మేస్త్రిలు భారీగా సమావేశమై తమ సమస్యలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. సమావేశంలో పలువురు మేస్త్రిలు మాట్లాడుతూ రోజంతా ఎండలో, వర్షంలో కష్టపడి పనిచేస్తున్నప్పటికీ ప్రస్తుతం లభిస్తున్న కూలీతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, గ్యాస్ ధరలు, రవాణా ఖర్చులు గణనీయంగా పెరిగాయని, అయితే తమ కూలి రేట్లు మాత్రం పెరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో నిర్మాణ రంగంలో కూడా ఖర్చులు పెరిగిన నేపథ్యంలో కార్మికుల శ్రమకు తగిన గౌరవం, పారితోషికం లభించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం





వెంటనే స్పందించి తాపీ మేస్త్రిల సమస్యలను గుర్తించి కూలి రేట్లను అధికారికంగా పెంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, ఇప్పటికే ప్రారంభించిన బంద్ కార్యక్రమం ఈ నెల 16వ తేదీ వరకు కొనసాగుతుందని ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేసే అవకాశముందని హెచ్చరించారు. ఈ సందర్భంగా యాచారం మండల తాపీ మేస్త్రిల సంఘం నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. మండల తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడిగా మేడిపల్లి సింధం రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ తాపీ మేస్త్రిల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని, కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడతానని తెలిపారు. సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన తాపీ మేస్త్రిలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, నిర్మాణ రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. "పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలి -- తాపీ మేస్త్రిల ఐక్య నినాదాలతో యాచారం మండల కేంద్రం మార్మోగింది."



## సేంద్రీయ వ్యవసాయంతో భూసారం పెరుగుతుంది

### వ్యవసాయ ఖర్చులు తగ్గుతాయి

### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**మహేశ్వరం, జూన్13 (జనంసాక్షి) :** సేంద్రీయ వ్యవసాయంతో భూసారం పెరుగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామంలో కుండే వెంకటేష్ వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయంపై బీజేపీ నాయకులకు,రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...సేంద్రీయ వ్యవసాయంతో ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయన్నారు.గోమాత భారతీయ వ్యవసాయానికి మూలాధారమన్నారు.గోమూత్రం గోమయం ద్వారా తయారయ్యే జీవా అమృతంతో భూసారం పెరుగుతుందన్నారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయం మెరుగుపడుతుందన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీరాములు యాదవ్, పాపయ్య గౌడ్,కడారి జంగయ్య యాదవ్,అంజన్ కుమార్ గౌడ్, రత్నం, పోరెడ్డి నర్సింహా రెడ్డి,కంజర్ల ప్రకాష్,ముత్యాల భాస్కర్, మిద్దె సుదర్శన్ రెడ్డి,కుండే వెంకటేష్,అనంతయ్య గౌడ్,దేశ్యా నాయక్,యాదయ్య గౌడ్, యాదిష్,పాండు,వనంపల్లి శ్రావణ్, ఉపేందర్,పలువురు బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ అశోక్ నగర్‌లో అనుమతి లేని నైన్ఎడ్యుకేషన్ సంస్థపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్ డిమాండ్

**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్ అశోక నగర్ లో ఇంటర్ బోర్డు అనుమతి లేకుండా నడపుతున్న నైన్ ఎడ్యుకేషన్ సంస్థపై వెంటనే చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.డి. అన్వర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నై ఎడ్యుకేషన్ సంస్థ ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ.. విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న ఇటువంటి కళాశాలలపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న ఇంటర్ విద్యా శాఖ అధికారుల తీరుపై మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ కళాశాలలు ఎటువంటి ఇంటర్ బోర్డు నుంచి అనుమతులు లేకున్నా, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యార్థులను చేర్చుకొని వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. బోడుప్పల్ అశోక్ నగర్ లోని 9




ఎడ్యుకేషన్ కళాశాలకు ఎటువంటి గుర్తింపు లేకున్నా విద్యార్థులను చేర్చుకొని, వారిని వారి తల్లితండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసి. అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. కాబట్టి విద్యార్థుల




భవిష్యత్తు అంధకారంలో ఉండే అవకాశం ఉన్నదని అన్వర్ వెల్లడించారు. తక్షణమే ఇంటర్ బోర్డు అధికారులు 9 ఎడ్యుకేషన్ సంస్థనుతనిఖీ చేసి. యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని డిమాండ్ చేశారు. అయితే సదరు విద్యాసంస్థ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణ, సాయి కుమార్, శ్రీకాంత్. సాయి ఈశ్వర్, అభిషేక్, సిద్ధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల ఉప సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా భాస్కర్ నాయక్

### ప్రధాన కార్యదర్శిగా వెల్జాల్ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి ఎన్నిక

**తలకొండపల్లి న్యూస్ 13(జనంసాక్షి):** తలకొండపల్లి మండల ఉప సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గం శనివారం రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైంది.తలకొండ పల్లి మండలం లో ఉన్న 32 గ్రమ పంచాయతీల,ఉప సర్పంచ్ లు మండల కేంద్రంలో లోని లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ కళ్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో ఉప సర్పంచ్ లకు ఉన్న పల్లు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం అందరి సమక్షంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తలకొండపల్లి మండల ఉప సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా పెద్దూర్ తండా ఉప సర్పంచ్ మూడవత్ భాస్కర్ నాయక్,ఉపాధ్యక్షుడిగా రాంపూర్ గ్రామానికి చెందిన సప్పిడి ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శిగా వెల్జాల్ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి,జాయింట్ సెక్రటరీగా చుక్కాపురం గ్రామానికి చెందిన లావణ్య శ్రీనివాస్,ట్రెజరర్‌గా గోపి నాయక్‌ను ఎన్నుకున్నారు.ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా



మాదాయపల్లికి చెందిన చిలకం ఆంజనేయులు,గట్టిప్పలపల్లి అనిత,గౌరిపల్లికి చెందిన బండారి రమేష్ ను ఎంపిక చేశారు.అనంతరం ఎన్నికైన నూతన కమిటీని ఉప సర్పంచులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ..ఉప సర్పంచులు సమస్యల పరిష్కారం,గ్రామాల అభివృద్ధి,స్థానిక సంస్థల బలోపేతం కోసం పనిచేస్తామని తెలిపారు.






# మణికొండ, నెక్నాంపూర్ పార్కుల దుస్థితిపై బీఆర్ఎస్ ఆందోళన

**రాజేంద్రనగర్,జూన్13(జనంసాక్షి)** : మణికొండ, నెక్నాంపూర్ డివిజన్లలోని పలు పార్కులను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి వాటి దయనీయ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు.శనివారం అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో పలు కాలనీల్లో పర్యటించారు. ముఖ్యంగా బాలాజీ నగర్‌లోని పీవీఎన్ఆర్ పార్క్‌లో నిర్మాణ వ్యర్థాలు, పారిశుధ్య లోపాలు, చిన్నారుల ఆట పరికరాల మరమ్మతుల అవసరం ఉన్నట్లు గుర్తించారు. తనాషా నగర్‌లోని మహాత్మాగాంధీ బతుకమ్మ పార్క్‌లో చెత్త పేరుకుపోవడం, ప్రమాదకర విద్యుత్ తీగలు, రాత్రివేళల్లో సంఘవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయని, హుడా కాలనీలోని సర్దార్ పటేల్ పార్క్‌లో కూడా నిర్వహణ లేకపోవడంతో పాటు గ్రంథాలయం, వృద్ధుల కోసం భవనం నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నట్లు తెలిపారు. పీవీ నరసింహారావు, మహాత్మాగాంధీ, సర్దార్ పటేల్ పేర్లతో ఉన్న ఈ పార్కులను తక్షణమే అభివృద్ధి చేసి, సిబ్బంది కొరతను భర్తీ చేయడంతో పాటు నిధులను పారదర్శకంగా వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్ పాల్గొన్నారు.

# శామీర్‌పేట్ నూతన సీఐ నరసింహారెడ్డిని కలిసిన జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్‌రెడ్డి



**శామీర్‌పేట్, జూన్ 13(జనం సాక్షి)** : శామీర్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నరసింహా రెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు బి.జైపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పి. బాలేష్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వై.శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరి,మాజీ వార్డ్ సభ్యుడు యస్.ఆనంద్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆర్.శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు. సిఐ నరసింహారెడ్డిని శాలువాతో సత్కరించి,మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శామీర్‌పేట్ ప్రాంత ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయ్యాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని కోరుతూ తమ అభినందనలు తెలియజేశారు.

# చర్లపల్లి స్టేషన్‌లో నేటి నుంచి యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. స్టేషన్ దక్షిణ టెర్మినల్ (ప్లాట్‌ఫాం నెం.9 వైపు) వద్ద యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్‌ను సోమవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, లింగంపల్లి స్టేషన్లపై పెరుగుతున్న రద్దీని తగ్గించే ఉద్దేశంతో ఆధునిక సౌకర్యాలతో చర్లపల్లి టెర్మినల్‌ను అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టేషన్‌కు వచ్చే వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కొత్త సౌత్ టెర్మినల్‌లో విశాలమైన వెయిటింగ్ హాళ్లు, ఆధునిక ప్లాట్‌ఫారాలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ప్రీమియం టాయిలెట్లు, డిజిటల్ సమాచార వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయి. అలాగే ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాల కోసం 6,622 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికులను దించేందుకు లేదా ఎక్కించుకునేందుకు వచ్చే వాహనాలకు తొలి 20 నిమిషాలు పూర్తిగా ఉచితంగా అనుమతి ఉంటుంది. అయితే ఆ సమయం దాటితే రూ.50 నుంచి రూ.500 వరకు రుసుము వసూలు చేయనున్నారు. స్టేషన్ ఆవరణలోకి ప్రవేశించే ప్రతి వాహనానికి డిజిటల్ టికెట్ జారీ చేయడంతో పాటు ప్రవేశ, నిష్క్రమణ సమయాలతో కూడిన డిజిటల్ రశీదు అందజేయనున్నారు. అనధికార పార్కింగ్‌ను అరికట్టడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, ప్రయాణికుల రాకపోకలను మరింత సులభతరం చేయడం ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలకు ప్రత్యేక లేన్లు ఏర్పాటు చేయడం ద్వారా స్టేషన్ ముందు భాగంలో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చూడనున్నట్లు తెలిపారు. రైల్వే అధికారులు ప్రయాణికులు, వాహనదారులు కొత్త నిబంధనలను పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి

### తిరుమలగిరి ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు

### టాటా మోటార్స్ సిబ్బందికి ట్రాఫిక్ అవగాహన సదస్సు



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనదారులు తమ ప్రాణాలు కాపాడుకోవాలని తిరుమలగిరి ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు సూచించారు. తగిన జాగ్రత్తలు పాటించకపోవడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ట్రాఫిక్ నియమాలను క్రమశిక్షణతో పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ఆయన పేర్కొన్నారు ' అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక టాటా మోటార్స్ సిబ్బందికి ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులుగా మారి, ఇతరులకు కూడా ట్రాఫిక్ భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. వాహనదారులు తమ భద్రతతో పాటు ఇతర రహదారి వినియోగదారుల ప్రాణాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అతివేగం వల్ల కలిగే నష్టాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై సిబ్బందికి వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని స్పష్టం చేశారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ మాట్లాడటం ఎంత ప్రమాదకరమో ఉదాహరణలతో వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, లేన్ డిసిప్లిన్ (వరుస క్రమం) యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అదనపు ఇన్‌స్పెక్టర్ పి. రమణయ్య, టాటా మోటార్స్ బేగంపేట్ మేనేజర్ ఎం.డి. సాదిక్, లా అండ్ ఆర్డర్ బేగంపేట్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బంట్వారం పీఎస్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**బంట్వారం జూన్ 13 (జనం సాక్షి)** : వికారాబాద్ డీఎస్పీ అంజయ్య బంట్వారం పోలీస్ స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం రౌడీషీటర్లు, అనుమానితులతో సమావేశమై శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా నడుచుకోవాలని సూచించారు. కాగా, (సి ఈ ఐ ఆర్ )పోర్టల్ ద్వారా రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విమలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన బాధితులకు వేదగిరి గుట్ట చుట్టూ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి )** : రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల పరిధి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించింది అతీత్వరలో భూసర్వే చేసి భూములు కొలిపోయిన బాధితుల పక్షాన నిలబడే అవసరం ప్రభుత్వనికి ఏర్పడుతుంది. ఆ రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న రైతులకు లాల్ పాడు వేదగిరి గుట్టచుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర విద్యార్థుల సంఘ నాయకుడు ఆకాశ్ నాయక్ పేర్కొన్నారు. వేదగిరి గుట్టచుట్టూ ఉన్న భూమినీ కొందరు అక్రమంగా కబ్జా చేస్కునేందుకు యత్నిస్తునరాని ఆ భూమీనీ కాపాడుకుంటే లక్ష్మి దేవి పల్లి రిజర్వేర్‌లో భూములు కోలిపోతున్న బాధితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వచ్చునని తెలిపారు.




# హిజ్రా, ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణకు 15న రాష్ట్ర సన్నాహక సమావేశం

### ట్రాన్స్ అండ్ హిజ్రా కలెక్టివ్ జాతీయ అధ్యక్షురాలు ముద్రబోయిన రచన

**ముషీరాబాద్, జూన్ 13 (జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ చట్టానికి సవరణల పేరుతో హిజ్రా, ట్రాన్స్‌జెండర్‌ల హక్కులను కాలరాస్తూ వారిని నేరస్తులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందని ట్రాన్స్ అండ్ హిజ్రా కలెక్టివ్ జాతీయ అధ్యక్షురాలు ముద్రబోయిన రచన విమర్శించారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జూన్ 30న నిర్వహించనున్న ట్రాన్స్‌జెండర్-హిజ్రా నిరసన సభకు సన్నాహకంగా రాష్ట్రవ్యాప్త సమావేశాన్ని జూన్ 15న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌జెండర్, హిజ్రా సంఘాల నాయకత్వం హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సవరణలపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చర్చించేందుకు ఈ సమావేశం వేదిక కానుందని చెప్పారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ చైర్మన్ కోల జనార్ధన్, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్‌కే) అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకుడు కడమంచి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరునికి తిరుమల కొండల ప్రత్యేక అలంకరణ

**మల్కాజిగిరి జూన్ 13 (జనంసాక్షి) :** ఆనంద్‌బాగ్‌లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారు తిరుమల కొండల రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు స్వామివారిని తిరుపతి కొండలను తలపించేలా అత్యంత మనోహరంగా, ప్రత్యేకంగా అలంకరించారు. శేషాద్రి, నీలాద్రి, గరుడాద్రి, అంజనాద్రి, వృషభద్రి, నారాయణద్రి, వెంకటాద్రిలుగా అలంకరించిన ఈ అద్భుత రూపాన్ని కళ్లారా వీక్షించేందుకు భక్తులు తండోపతండాలుగా ఆలయానికి తరలివచ్చారు. వైష్ణవ ఆరాధనలో అత్యంత పవిత్రమైన తులసి దళాలతో స్వామివారిని అర్చించారు. స్వామి వారి పాదాల చెంత నుంచి కింది వరకు అపారమైన తులసి దళాలను ఒక తులసి కోట వలె అద్భుతంగా పరిచి భక్తిభావాన్ని చాటారు. గర్భాలయం



చుట్టూ పచ్చని అరటిగెలలు, అరటి పువ్వులు, కమలాలు, అరటి ఆకులతో ప్రకృతి సిద్ధమైన తోరణాలను రమణీయంగా తీర్చిదిద్దారు. స్వామి వారి మూలవిరాట్ చుట్టూ మల్లెలు, కనకాంబరాలు, బంతి పూల మాలలతో శోభాయమానంగా అలంకరించారు.స్వామివారి ముఖ భాగానికి దిద్దిన వైష్ణవ నామం తిరునామం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.ప్రధాన విగ్రహం కింద చిన్న ఉత్సవ మూర్తులను ఉంచి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, క్రమశిక్షణతో దర్శనం చేసుకునేలా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో మారుమోగాయి.

# ఉపాధ్యాయుల కొరత తీర్చండి

## ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డికి మేడిపల్లి సర్పంచ్, వార్డు సభ్యుల మొర



**మొయినాబాద్ (జనంసాక్షి) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తమ విద్యార్థుల పట్ల శాపంగా మారుతుందని మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామ సర్పంచ్ ఎం. శ్రీనివాస్, వార్డు సభ్యులు శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికి విన్నవించారు. శనివారం బంజారాహిల్స్ లోని మహేందర్ రెడ్డి నివాసానికి వచ్చి పాఠశాల సమస్యలను వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా పాఠశాల లో కొన్ని సబ్జెక్టులలో విద్యార్థులకు బోధించే వారు లేకపోవడంతో ఇబ్బందుల పాలవుతు న్నట్లు చెప్పారు. పదవ తరగతి వరకు ఉన్న పాఠశాలలో 220 మంది విద్యార్థులు విద్యా భ్యాసం నేర్చుకుంటున్నారని వీరికి ప్రధా నంగా ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ తదితర సబ్జెక్టులు చెప్పే ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నట్లుగా పోయారు. గత ఏడాది నా కాకుండా ఈనెల 15 నుండి పాఠశాలలు పున ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వెంటనే సదరు ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు న్యాయం చేయించాలని వేడుకున్నారు. అలాగే పాఠశాల సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన మహేందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా డిఈఓ వెంకటేశ్వర్లు కు ఫోన్ చేసి గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరిన విధంగా పాఠశాలలో అవసరమైన ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై వేయించాలని ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలో ని ఉపాధ్యాయలను తాత్కాలిక బదిలీ మీద మేడిపల్లి పాఠశాలకు పంపాలని సూచించారు. వార్డు సభ్యులు నవీన్, బాలరాజ్, రమేష్, శ్రీశైలం, మధుకర్, మహేష్ తదితరులు ఉన్నారు.

# దంచికొట్టిన వాన.. ప్రవహిస్తున్న ఈసీ వాగు

## తడిసి ముద్దైన వంట పోలాలు.. కరెంటు లేక ఇబ్బందులు

**మొయినాబాద్ (జనంసాక్షి) :** వర్షాకాలం సమీపంలోనే వరుణ దేవుడు ఒక్కసారిగా దంచికొట్టింది. దీంతో ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి ప్రజలు అతలాకుతలమైయ్యారు. ముండల వరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రాత్రి శనివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి నీరు రోడ్లపై పారాయి. వంట పోలాలు తడిసిముద్దై భారీగా వర్షం నీరు చేరాయి. వర్షాకాలం మొదట్లోనే భారీ వర్షాలు కురియడంతో వెడిగా ఉన్న వాతావరణం చల్లబడి ప్రజలకు నణికించేలా చలి ప్రారంభమైంది. ప్రజలు చల్లదనాన్ని సీదిస్తు సేదతీరుతున్నారు.

మండల వరిధిలోని ఈసీ వాగు కొత్త వర్షం నీటితో ప్రవహిస్తు హిమాయత్సాగర్ లోకి చేరుతున్నాయి. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్ ఆనంతగిరి గుట్ట నుంచి ప్రారంభమైన ఈసీ నాగు వరిగి, షాబాద్, చేవెళ్ల మీదుగా మొయినాబాద్ మండలంలోని ఆయా గ్రామాల నమీపంలోని ఈసీ నాగు కొత్త వర్షం నీటితో ఎరుపేకి ప్రసహిస్తు అనూపూర్ నమీపాన నిండుగా ప్రవహిస్తు హిమాయత్సాగర్ చెరువులోకి ప్రవహించింది. ఈ వర్షం నీరు ఈసీ వాగులో నిరంతరం పారుతుంది. అదే విధంగా





శనివారం మధ్యాహ్నం దాదాపు రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి ప్రజలు గ్రామాలలో అతలాకుతలమైయ్యారు. ఈదురు గాలులతో వర్షం ఇళ్లల్లోకి చేరింది. ప్రజలు వర్షం నీటితో అవస్తలు వడ్డారు.

**రాత్రి పూట కరెంటు లేక ఇబ్బందులు...**

రెండు రోజా లుగా రాత్రి పేళ్లల్లో కరెంటు లేక గ్రామాల్లోని ప్రజలు ఇబ్బందులు వడ్డారు. గురువారం రాత్రి శుక్రవారం రాత్రి సమయాల్లో చిన్నపాటితో పాటు మోసార్తారు వర్షం కురియడంతో కరెంటు రాత్రి 9 గంటల నుంచి తెల్లవారుజాము వరకు లేకపోవడంతో చీకట్లో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. ముండల వరిధిలోని అమ్డాపూర్ లో నబ్ స్టేషన్ ఏర్పాటు చేసిన నిరంతరం కరెంటు ఉంటుందని చెబుతున్నారు తప్ప చినుకు వడితే కరెంటు ఉండని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలానే నమస్య వట్టించుకోకపోవడంతో కరెంటు ఇలా తయారైందని నబస్టేషన్ వరిధిలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కరెంటు పోకుండా చూడాలని కోరుతున్నారు.

# స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు భారత రైతులకు తీవ్ర నష్టం

## ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త మధుర స్వామినాథన్



**ముషీరాబాద్, జూన్ 13 (జనం సాక్షి):** స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు భారత రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త మధుర స్వామినాథన్ తెలియజేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫౌండేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ అరిబండి ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగిన అరిబండి లక్ష్మీనారాయణ 8వ స్మారకోపన్యాసంలో ఆమె ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. భారతదేశ జనాభా ప్రపంచ జనాభాలో 18 శాతం ఉండగా మన ఉత్పత్తులు 13 శాతం మాత్రమే ఉన్నాయని, మన దేశం నుండి కేవలం 3 శాతం ఉత్పత్తులు మాత్రమే ఎగుమతి అవుతాయన్నారు. 97% భారతదేశంలోనే వినియోగిస్తామని అలాంటి పరిస్థితులలో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు మన రైతులకు ఏ రకంగా ఉపయోగపడతాయని ప్రశ్నించారు. అమెరికా, యూనియన్లలో రైతులకు పెద్ద మొత్తంలో నగదు సబ్సిడీలు ప్రభుత్వాలు అందజేస్తాయని మనలాంటి దేశంలో సంవత్సరానికి 6000 రూపాయలు ఇచ్చే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ లాంటి నామమాత్రపు సబ్సిడీలు లభిస్తాయని, ఇలాంటి అసమానమైనటువంటి పోటీలో భారత రైతులు ఎలా తట్టుకొని నిలబడతారనీ అన్నారు. అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి దేశాల్లో ఉత్పాదకత ఎక్కువగా ఉండడం వల్ల మార్కెట్ల కోసం ఎగబడుతున్నాయని మన మార్కెట్లను విదేశీ కార్పొరేట్లకు అప్పచెపితే రైతులు తీవ్ర నష్టాలకు గురికావాల్సి వస్తుందని తెలియజేశారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తమ గోడౌన్లను అదానిలాంటి కంపెనీలకు అప్పచెపితే విపత్కరమైన పరిస్థితులు వచ్చినటువంటి సందర్భాల్లో ప్రజలకు ఆహార భద్రతా సమస్య వస్తుందన్నారు. భారతదేశంలో వ్యవసాయ రంగం కార్పోరేటికరణ వైపు వెళుతున్నదని, 80 శాతం ట్రాక్టర్లు నాలుగు కంపెనీల చేతుల్లోనే ఉన్నాయని, సీడ్ 67% ప్రైవేట్ కంపెనీల చేతుల్లో ఉందని, వరి, గోధుమ మినహాయిస్తే మిగిలిన పంటల విత్తనాలన్నీ 80 నుంచి 100% విత్తనాలు కార్పొరేట్ కంపెనీల చేతుల్లోనే ఉన్నాయని, యుద్ధాల వల్ల పెరుగుతున్న డీజిల్ రేట్లు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని, రష్యా , చైనాలు ఎరువుల ఎగుమతి పై నిషేధం విధించాయని, మన దేశం తీవ్ర ఎరువుల కొరతని ఎదుర్కొంటుందని అన్నారు. పశ్చిమాసియా దేశాలతో సమానంగా నైనా భారతదేశ రైతులకు ఆదాయం రావడంలేదన్నారు. తుఫాన్లు, వరదలు, కరువులు వచ్చినటువంటి సందర్భాల్లో భారత రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని, ఇలాంటి వచ్చిన సందర్భాల్లో దళితులు, కౌలు రైతులు, చిన్న సన్నకారు రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని అన్నారు. 50-60 శాతం చిన్న సన్నకారు రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని ఈ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వల్ల మరింత నష్టాల్లోకి వెళతారని వీటికి వ్యతిరేకంగా రైతులు, సామాజిక కార్యకర్తలు, విద్యావంతులు ఐక్యంగా కార్పోరేట్లనే ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, ప్రొఫెసర్ వి రంగారావు డాక్టర్ లతీఫ్ పాషా (వ్యవసాయ విశ్వవిద్యాలయం), డాక్టర్ వి సురేష్(హార్టికల్చర్ యూనివర్శిటీ),ప్రొఫెసర్ వీరభద్రరావు లు ప్రసంగించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, తీగల సాగర్, రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్, పి జంగారెడ్డి, బొంతల చంద్రారెడ్డి, లెల్లెల బాలకృష్ణ, ఉడత రవీందర్, కందాల ప్రమీల,పకీరమ్మ, నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, మల్లు నాగార్జున రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, అన్నవరపు సత్యనారాయణ, మాటూరు బాలరాజు గౌడ్, చందు నాయక్, శెట్టి వెంకన్న, వెంకట్ మావో, పి వెంకటేష్, ఎం శ్రీనివాస్, దుబ్బాక రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల మూసివేత ప్రకటనను సిఎం ఉపసంహరించుకోవాలి

**ముషీరాబాద్, జూన్ 13 (జనంసాక్షి):** రాష్ట్రంలోని 23వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి, వాటిని కేవలం 4వేలకు కుదిస్తామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ఇంటర్వ్యూలో చేసిన ప్రకటనను సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. తక్షణమే ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనను వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ఆలోచించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల ఆవాసాలకు సమీపంలోనే పాఠశాల అందుబాటులో ఉండాలని, ఈబాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని, విద్యా హక్కు చట్టం-2009లో ప్రాథమిక హక్కుల్లో పొందుపర్చారన్నారు. కానీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు గ్రామీణ, పేద, దళిత, గిరిజన పిల్లల ప్రాథమిక విద్యా హక్కును కాలరాసే విధంగా వున్నది. దశాబ్దాలుగా తండాలు, గూడాలు, పల్లెల్లో నడుస్తున్న బడులను మూసివేస్తే డ్రాపౌట్ రేటు పెరిగి, విద్యకు దూరమౌతారనీ అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ బడులే వుండాలనీ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతి గ్రామంలో ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తామని, ఏ ఒక్క పాఠశాలనూ మూసివేయబోమని, బడ్జెట్‌లో విద్యకు 15 శాతం కేటాయిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే హామీలను తుంగలో తొక్కుతున్నదన్నారు. బడ్జెట్‌లో కనీసం 8.2 శాతం కూడా కేటాయించడంలేదు. బడులలో మౌలిక వసతులు లేవనీ, బోధన, బోధనేతర సిబ్బందిని నియమించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రస్తుతం ఏకంగా పాఠశాలలనే మూసివేసే ఆలోచనకు పూనుకుని, కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ పాఠశాల వుండే విధంగా ప్రజలకు నమ్మకం కల్గించి, ఎన్‌రోల్ పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది.

**ఉద్యోగ దరఖాస్తుల ప్రాసెసింగ్ ఫీజుల పెంపు భారం తగదు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఉద్యోగ దరఖాస్తుల ప్రాసెసింగ్ ఫీజును రూ. 200 నుండి రూ. 1,000 వరకు పెంచడాన్ని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, టీజీపీఎస్సీ స్పందించి ఈ ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. గత కొంతకాలంగా ఉద్యోగ నోటిఫికేషన్లు లేక, ఆర్థిక ఇబ్బందులతో కోచింగ్ సెంటర్లలో వేలాది రూపాయలు ఖర్చు చేస్తూ నిరుద్యోగ యువత పరీక్షలకు సిద్ధమవుతున్నది. ఉద్యోగ దరఖాస్తుల ప్రాసెసింగ్ ఫీజును ఐదింతలు పెంచడం దారుణమని అన్నారు. వేర్వేరుగా నోటిఫికేషన్లు ఇవ్వడం వల్ల, అభ్యర్థులు ప్రతి దరఖాస్తుకు వేలాది రూపాయలు చెల్లించాల్సి వస్తోందనీ, ఇది నిరుద్యోగులపై మోయలేని భారాన్ని మోపడమేనని, తక్షణమే పెంచిన దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజును ఉపసంహరించుకుని పాత ఫీజు విధానాన్ని పునరుద్ధరించాలని, ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు తక్షణమే పూర్తిస్థాయి నోటిఫికేషన్లు విడుదల చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది.

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన మేకల సారంగపాణి



**సికింద్రాబాద్(జనంసాక్షి):** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. దేశ రక్షణ రంగంలో రాజ్‌నాథ్ సింగ్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా సారంగపాణి కొనియాడారు.

## జలమండలి అధికారులకు అభినందనలు తెలిపిన గోపాల్ ముదిరాజ్



**హయత్ నగర్, జూన్ 13 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం లోని కర్మన్ ఘాట్ డివిజన్, మాధవ నగర్ కాలనీలో రోడ్ నెంబర్ 2, 6, 7, 8 రోడ్లలో డ్రైనేజ్ పొంగిపొర్లుతున్న కారణంగా కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజు వెంటనే జలమండలి లైన్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, సూపర్వైజర్ శ్రీనివాస్ లకు తెలిపి వెంటనే గల్పర్ వెహికల్ కు పంపించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులకు మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ కాలనీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## మహా విజయ సంకల్ప యాత్ర గోడ పోస్టర్లను ఆవిష్కరించిన జెనిగె విష్ణువర్ధన్



**హయత్ నగర్, జూన్ 13 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని టి యు ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన జరగబోయే "మహా విజయ సంకల్ప యాత్ర" గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆదిలాబాద్ నుండి జోగులాంబ గద్వాల జిల్లా వరకు, జోగులాంబ అమ్మవారి దర్శనం కోసం తెలంగాణ ఉద్యమకారుల కమిటీని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, 101 కార్లతో నిర్వహించనున్న మహా విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంత యాదిరెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాధా గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆడాల యాదయ్య, రంగారెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నోసు ఇంద్ర, ప్రచార కార్యదర్శి కిషోర్ లాల్ జీ, కార్యదర్శి నరేష్, ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి మాల కృష్ణ, హయత్‌నగర్ మండల మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, ఎల్బీనగర్ ప్రధాన కార్యదర్శులు రామ్, లక్ష్మణ్, వనస్థలిపురం అధ్యక్షురాలు బావాజీ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ ఆల్ ఇండియా స్థాయిలో 881వ ర్యాంకు సాధించిన గిరిజన విద్యార్థి



**దుద్యాల జూన్ 13 (జనంసాక్షి):** మండల పరిధిలోని సాగారం తండాకు చెందిన రాథోడ్ గోపాల్ నాయక్ కుమారుడు రాథోడ్ బాలేష్ జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాల్లో ఎస్టీ విభాగంలో ఆల్ ఇండియా స్థాయిలో 881 ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. పేద కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థి ఆల్ ఇండియా స్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల తాండావాసులు అభినందనలు తెలిపారు.

## మనబడి మన జ్ఞాపకాలు

**50 సంవత్సరాల పదవ తరగతి బ్యాచ్ అపూర్వ కలయిక**

**మూడు తరాలు విద్యను అభ్యసించిన విద్యార్థుల కలయిక పట్టుదలతో అందరినీ ఏకం చేసిన హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ (బంగారు బాబు),బొబ్బిలి ప్రవీణ్ కుమార్, ఏగురి మల్లికార్జున్**

**షాబాద్,జూన్13 (జనంసాక్షి)** ఆడి పాడి చదివిన పాఠశాలలో ని 50 సంవత్సరాల పూర్వ విద్యార్థులు ఏకమైన వేల వారి ఆనందోత్సవాలకు అదుపులు లేని రోజుగా గడిచిన క్షణాలు షాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకే సాధ్యం అనొచ్చు. శనివారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనబడి మన జ్ఞాపకాలు అంటూ సమస్త పూర్వ విద్యార్థులు చిన్నా పెద్ద తేడా లేకుండా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఆనాటి గురువుల నుండి నేటి వరకు ప్రతి గురువును ఒకే వేదికపై చూడటం విద్యార్థుల కృషికి నిదర్శనం. 50 సంవత్సరాల విద్యార్థులు ఒకే వేదిక మీద కలవడం అనేది ఒక అద్భుతమైన ఘట్టమని ప్రతి ఒక్కరి మదిలో నిలిచిపోయే జ్ఞాపకం గా మారిన రోజు అని ఈ కార్యక్రమానికి తన వంతుగా కృషి చేసిన కొండా విజయ్ కుమార్ కు ప్రత్యేక



ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఎప్పుడు ఆత్మీయ కలయికతో, సోదర భావంతో, స్నేహంగా నిలవడానికి ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు దోహదపడతాయని అన్నారు. మేము ఇంతటి ప్రయోజకులు కావడానికి అహర్నిశలు శ్రమించి విద్యా బోధనలచే మమ్ములను తీర్చిదిద్దిన గురువులను శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేసి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో 92 – 93 బ్యాచ్ ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ స్ఫూర్తి నంది గౌరవ పురస్కారం అందుకున్న ఈర్లపల్లి రమేష్

**దుద్యాల ( జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం మారుమూల లగచర్ల గ్రామానికి చెందిన ఈర్లపల్లి రమేష్ నిత్య శ్రీ క్రియేషన్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో సమాజానికి ఉపయోగపడే లఘు చిత్రాలను తీసి గుర్తింపు తెచ్చుకున్నారు.సమాజం కోసం ఆయన తీసిన చిత్రాలను తెలుగు వెలుగు సాహితీ వేదిక గుర్తించింది. శనివారం వరంగల్ పట్టణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ



వేడుకల కార్యక్రమంలో ఘనంగా సన్మానించి తెలంగాణ స్ఫూర్తి నంది గౌరవ పురస్కారాన్ని ఈర్లపల్లి రమేష్ కు అందజేశారు.

**అవార్డు రావడం సంతోషకరంగా ఉంది :** నిత్య శ్రీ క్రియేషన్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో బాల్యం 15 సంవత్సరాలు, బానిస, ఫ్రెండ్స్, చిన్నారి తల్లి, సలాం సైనిక, జానపద పాటలకు నేడు గుర్తింపు లభించి అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది. **– ఈర్లపల్లి రమేష్ లగచర్ల**

## బాల కార్మికత్వం నుంచి ఆరుగురు చిన్నారులకు విముక్తి

**రక్షించిన స్కోప్ సంస్థ జిల్లా యంత్రాంగం పోలీసులు**

**స్కోప్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బండి సాయన్న**

**హయత్‌నగర్, జూన్ 13 (జనం సాక్షి) :** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్), జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారుల సహకారంతో నిర్వహించిన సంయుక్త తనిఖీ, అమలు చర్యల ద్వారా బాల కార్మికత్వంలో ఉన్న ఆరు గురు చిన్నారులను విజయవంతంగా రక్షించింది. ఈ రక్షణ చర్య ప్రభుత్వం జూన్ నెలను "బాల కార్మిక వ్యతిరేక కార్యాచరణ మాసం" గా నిర్వహిస్తున్న నేపథ్యంలో చేపట్టబడింది. బాల కార్మికత్వంలో ఉన్న పిల్లలను గుర్తించడం, రక్షించడం, పునరావాసం కల్పించడం, బాలల అక్రమ రవాణాను నిరోధించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. రక్షించబడిన చిన్నారులు 10 నుండి 17 సంవత్సరాల మధ్య వయస్సు కలవారు. వీరు వివిధ వాణిజ్య సంస్థల్లో పని చేస్తూ, వారి శారీరక, మానసిక, విద్యా అభివృద్ధికి హానికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. ప్రాథమిక విచారణలో వీరు అధిక పని గంటలు, తగిన వేతనం లేకపోవడం, ప్రమాదకరమైన పని వాతావరణంలో పనిచేస్తున్నట్లు వెల్లడైంది.

రక్షణ అనంతరం సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి. అదేవిధంగా, పిల్లలకు పునరావాసం, విద్యలో తిరిగి చేర్పించడం, చట్టం ప్రకారం లభించే పరిహారం, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించే చర్యలు చేపట్టబడ్డాయి. రక్షణ కార్యక్రమంతో పాటు, స్కోప్ సంస్థ వివిధ గ్రామాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువజనులు పాల్గొని బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మికత్వం, బాలల అక్రమ రవాణా నివారణపై చైతన్యం పొందారు.

ఈ సందర్భంగా స్కోప్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బండి సాయన్న మాట్లాడుతూ "బాల కార్మికత్వం నుంచి రక్షించబడిన ప్రతి చిన్నారి తన విద్య, భద్రత, గౌరవప్రదమైన జీవన హక్కులను తిరిగి పొందుతున్నాడు. బాల కార్మికత్వం పిల్లల బాల్యాన్ని, భవిష్యత్తును దోచుకుంటుంది. ఏ చిన్నారి పని స్థలంలో కాకుండా పాఠశాలలో ఉండాలి. బాల కార్మికత్వం నివారణ, బాలల అక్రమ రవాణా నిర్మూలన, రక్షించబడిన ప్రతి చిన్నారికి రక్షణ, పునరావాసం, మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు ప్రభుత్వ శాఖలు, చట్ట అమలు సంస్థ లతో కలిసి నిరంతరం పనిచేస్తాము." అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జూన్ నెలను బాల కార్మిక వ్యతిరేక కార్యాచరణ మాసంగా నిర్వహిస్తున్నారు. బాలల అక్రమ రవాణా, బాల కార్మికత్వం మధ్య ఉన్న బలమైన సంబంధాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా తనిఖీలు, రక్షణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు, అక్రమ రవాణా నిరోధక కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తున్నాయి. స్కోప్ సంస్థ, దేశంలోనే అతిపెద్ద బాలల పరిరక్షణ నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) భాగస్వామ్య సంస్థగా పనిచేస్తోంది. 250కి పైగా భాగస్వామ్య సంస్థలతో కూడిన ఈ నెట్వర్క్ సమాచార భాగస్వామ్యం, రాష్ట్రాల మధ్య సమన్వయం ద్వారా బాలల అక్రమ రవాణా కేసులను గుర్తించి, పిల్లలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఏప్రిల్ 2023 నుండి మార్చి 2026 వరకు జేఆర్సీ నెట్వర్క్ భాగస్వామ్య సంస్థలు దేశవ్యాప్తంగా 1,45,000 మందికి పైగా పిల్లలను అక్రమ రవాణా నుంచి రక్షించాయి, వీరిలో ఎక్కువ మంది బాల కార్మికత్వం లోకి నెట్టబడిన వారే. బాల కార్మికత్వం నుంచి 6 మంది చిన్నారుల రక్షణ, స్కోప్ సంస్థ, జిల్లా యంత్రాంగం, పోలీసుల సంయుక్త చర్య, నిందితులపై చట్టపరమైన చర్యల ప్రారంభం, పిల్లల పునరావాసం, విద్యలో తిరిగి చేర్పించే ప్రక్రియ కొనసాగింపు, జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాల నిర్వహణ, బాలల అక్రమ రవాణా, బాల కార్మికత్వంపై మరింత కట్టుదిట్టమైన నిఘా వంటి ముఖ్య అంశాలతో పని చేస్తుందని తెలిపారు.



**స్కోప్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బండి సాయన్న**

